www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 20 ఫిబ్రవరి 2024 | 5 | తిరుపతి



తిరుచానూరు - నారాయణాద్రి రహదారిలో గుట్టలుగా వేసిన వ్యర్థాలు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో..

రూ.అరకోటి టోకరా

జిల్లా ఎస్పీకి హైదరాబాద్ వాసుల ఫిర్యాదు

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి)

సాఫ్ట్వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగ యువతను మోసగించి చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ పాకాలవారి పల్లికి చెందిన పాశం గురు ప్రసాద్, అతని అనుచరుడు బండ కింద రెడ్డప్ప రూ.50 లక్షలు కాజేసినట్లు హైదరాబాదుకు చెందిన చింతలపల్లి బసిరెడ్డి తిరుపతి జిల్లా ఎస్పీకి గ్రీవెన్స్ సెల్ లో సోమవారం ఫిర్యాదు చేశారు. బాధితుడు బసిరెడ్డి ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదు మియాపూర్‌లో తన ఇంటిలో బాడుగకు కావాలని గురు ప్రసాద్ తొమ్మిది నెలల క్రితం వచ్చి గ్రౌండ్ ఫ్లోర్లో బాడుగకు దిగారని తెలిపారు. తాను విప్రో కంపెనీలో హెచ్‌ఆర్ గా పని చేస్తున్నానని, మీకు తెలిసిన నిరుద్యోగ యువత ఉంటే వారికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పడంతో బసిరెడ్డి తన ఇంటి సమీపంలోని ఇద్దరు నిరుద్యోగ యువతను గురు ప్రసాద్ వద్దకు పంపాడు. వారి నుండి గురు ప్రసాద్ లక్షా 50వేల రూపాయలను తీసుకున్నారన్నారు. ఇదే తరహాలో వివిధ జిల్లాలకు చెందిన మరో పదిమంది నిరుద్యోగ యువత 12 మంది నుండి వివిధ కంపెనీలలో ఉద్యోగం ఇప్పిస్తానని 50 లక్షలు మేర వసూలు చేసి వారికి విప్రో, టెక్ మహేంద్ర, ఎల్టిఎమ్ కంపెనీల ఫేక్ ఆఫర్ లెటర్లు పంపించడం జరిగిందన్నారు. ఆఫర్ లెటర్లు అందుకున్న నిరుద్యోగ యువత సంబంధిత కంపెనీలకు వెళ్ళగా ఈ ఆఫర్ లెటర్లు తాము పంపలేదని తెలపటంతో వారు ఖంగుతిని మోసపోయినట్లు గుర్తించారన్నారు. తీరా గురు ప్రసాద్ వారికి ఉద్యోగాలు ఇప్పించకపోగా తమ ఇంటిని తమకు తెలియకుండా నాలుగు నెలల క్రితం ఖాళీ చేసి పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ తరహా లోనే చంద్రగిరి పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత నుంచి గురు ప్రసాద్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసి లక్షలాది రూపాయలను తీసుకొని మోసం చేశారని వారు చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటుగాళ్లు స్వగ్రామం చంద్రగిరి మండలం కావటంతో హైదరాబాద్, నెల్లూరు, ఒంగోలు, మాచర్ల నుంచి బాధితులు పోలీస్ స్టేషన్ కు చేరుకుని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

'పుచ్చ' నష్టాల 'మోత'

తోటలో కానరాని కాయలు

దిగుబడి అంతంతమాత్రమే

నట్టేట ముంచిన 'విత్తనం'

పజాశక్తి-శ్రీకాళహస్తి

గత ఏడాది సిరులు కురిపించిన పుచ్చసాగు ఈ సారి చేదు ఫలితాలనే మిగిల్చింది.. సాధారణ పంటల్లో వస్తున్న నష్టాన్ని వాణిజ్య పంటల్లోనైనా పూడ్చుకుందామన్న రైతన్న కలలు అడియాశలే అయ్యాయి.. పంట వేసి సుమారు 50 రోజులు దాటుతున్నా ఇప్పటి వరకు కాయలు రాకపోవడంతో రైతులు గుండెలు బాదుకుంటున్నారు. కొన్ని చోట్ల అన్నో ఇన్నో కాయలు వచ్చినా ఆశించినంత దిగుబడి రాని పరిస్థితి. గతేడాది లాభాలే ఈ ఏడాదీ చవిచూడచ్చని గంపెడాశలతో పుచ్చసాగులోకి దిగిన రైతన్నలను విత్తన లోపం నట్టేట ముంచింది. బోదెకు 200 నుంచి 300 కాయలుండాల్సిన చోట పట్టుమని పది కాయలు కూడా లేకపోవడంతో రైతులు తమ కష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమయ్యే పరిస్థితి. శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ రెవెన్యూ డివిజన్ పరిధిలో సుమారు 400 ఎకరాల్లో వేసిన పుచ్చ తోటలు కాయలతో కళకళలాడాల్సింది పోయి మోడును తలపిస్తుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రకృతికి తోడు రైతుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల నుంచి సరైన మద్దతు లేకపోవడంతో పుచ్చ సాగులో ఈ సారి చేదు ఫలితాలు వచ్చాయన్న విమర్శలు వస్తున్నాయి.

- **కానరాని కాయలు**

శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ ఆర్థిక రెవెన్యూ డివిజన్‌లో అధికారిక లెక్కల ప్రకారం 200 ఎకరాల్లో, అనధికారిక లెక్కల ప్రకారం 400 ఎకరాల్లో పుచ్చ పంట సాగవుతోంది. అత్యధిక శాతం రైతులు తొట్టంబేడు మండలం బోనుపల్లిలో ఉండటం గమనార్హం. ఇక్కడ సుమారు 200 మంది రైతులు 300 ఎకరాల్లో పుచ్చసాగు చేస్తున్నట్లు సమాచారం. సాధారణంగా పుచ్చ విత్తనం 40 రోజులకు కాయలు వస్తుంటాయి. 65 నుంచి 70 రోజుల్లో కోత కోయాల్సి ఉంటుంది. ఒక్కో పుచ్చచెట్టు కనీసం పదికాయలైనా పడతుందని రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన ఒక్కో బోదెకు 200 నుంచి 250 కాయలు వరకు వస్తాయని రైతులు చెబుతున్న మాట. అయితే ఈ ఏడాది 50 రోజులు కావస్తున్నా కొన్ని చోట్ల కాయలు కూడా పట్టలేదని రైతులు వాపోతున్నారు. మరికొన్ని చోట్ల అరకొరగా వచ్చినా బోదెకు 20 నుంచి 50 కాయలే దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తామంతా పంటలయాజమాన్యంపై సరైన జాగ్రత్తలు తీసుకున్నామనీ, సరైన సమయంలో ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేశామనీ, అయినా ఇలాంటి ఫలితాలు వస్తాయని ఊహించలేదని రైతులు వాపోతున్నారు. వాతావరణ ప్రభావమా? లేక విత్తన లోపమా? అర్థం కాక రైతులు తలలుపట్టుకుంటున్నారు.

- **నష్టాల్లో పుచ్చరైతులు**

గతేడాది పుచ్చసాగు రైతులను ఆర్థిక సిరుల్లో ముంచెత్తింది. మొదటి కోతతో పాటు రెండో కోత కూడా రైతును లాభాల బాట పట్టించింది. అయితే పరిస్థితులు తారుమారుకావడంతో రైతు పరిస్థితి 'పెనం పైనుంచి పొయ్యిలో పడ్డ' చందంగా మారింది. సాధారణంగా పుచ్చ సాగులో ఎకరాకు 20 నుంచి 25 టన్నుల దిగుబడి వస్తుంది. కాయ సైజును బట్టి ధర నిర్ణయించబడుతుంది. కాయ తాజాగా ఉండి సైజు పెద్దదిగా ఉంటే కిలో రూ.18 నుంచి రూ.22 వరకు ధర పలుకుతుంది. టన్నుకు రూ.18 నుంచి రూ.20 వేలు వరకు గిట్టుబాటు వస్తుంది. ఎకరాకు రైతుకు రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు ఆదాయం లభించే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఏడాది ఆ పరిస్థితి లేకపోవడంతో కనీసం పెట్టుబడి అయినా వస్తుందా..! అన్న ఆందోళనలు రైతులు ఉన్నారు. ఎకరా పొలంలో పుచ్చసాగు చేసేందుకు రైతుకు రూ.లక్ష పైనే పెట్టుబడి ఖర్చు అవుతోంది. ఈ ఏడాది 50 రోజులు అయినా కాయలు రాకపోవడం, వచ్చిన చోట ఎకరాకు 5 నుంచి 10 టన్నులు మాత్రమే దిగుబడి రావడంతో పెట్టుబడి కూడా రాదనీ, ఇక అప్పులే మిగులుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ప్రాధేయపడుతున్నారు. పుచ్చవిత్తనాలు అమ్మే డీలర్లపై వ్యవసాయాధికారులు సరైన దృష్టి పెట్టి ఉంటే, కొత్తగా పుచ్చసాగులోకి దిగిన రైతులకు సకాలంలో పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించి ఉంటే ఈ పరిస్థితులు దాపురించేవి కావన్నది నిజం.

పెట్టుబడి కూడా వచ్చేలా లేదు: వెంకటమునినాయుడు, రైతు, బోనుపల్లి

ఈ సారి పుచ్చ సాగును చూస్తే కళ్ల వెంబడి నీళ్లొస్తున్నాయి. నాలుగుకెరాల్లో పుచ్చ సాగు చేస్తే కేవలం 2 ఎకరాల్లో మాత్రమే అంతోఇంతో దిగుబడి వచ్చింది. మిగిలిన రెండు ఎకరాల్లో కాయలు కూడా పట్టలేదు. మా ఊర్లో అందరి రైతుల పరిస్థితీ ఇంతే. నాలుగు ఎకరాలకు రూ.4 లక్షలు పెట్టుబడి పెట్టాను. కనీసం పెట్టుబడి డబ్బులు వచ్చినా సంతోషపడతా. పుచ్చసాగు ఎందుకింత చతికిలపడిందో అధికారులు కనిపెట్టి రైతులను ఆదుకోవాలి.

దిగుబడి తగ్గినమాట వాస్తవమే: పుష్పలత, ఉద్యానవనపంటల అధికారి, శ్రీకాళహస్తి

ఈ సారి వేసిన పుచ్చసాగులో దిగుబడి తగ్గిందన్న మాట వాస్తవమే. రైతులు పంటల యాజమాన్యంపై సరైన జాగ్రత్తలే తీసుకున్నారు. సకాలంలో ఎరువులు వేశారు. పురుగుమందులు పిచికారీ చేశారు. వాతావరణ ప్రభావం, విత్తనలోపం వల్ల దిగుబడి తగ్గి ఉండొచ్చని భావిస్తున్నాం. 50 రోజులు దాటినా కాయలు రాకపోవడంపై దృష్టి సారిస్తున్నాం. పుచ్చ నష్టాలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతాం.

ఎట్టకేలకు తిరుచానూరు రోడ్డుకు మోక్షం

రూ.13.5 కోట్లతో డబుల్ లైన్ రహదారి

ప్రారంభానికి నోచని తిరుచానూరు స్టేషన్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుచానూరు – నారాయణాద్రి రోడ్డుకు మోక్షం లభించింది. ఎన్నో ఏళ్లుగా డబుల్ లైన్ రహదారి ప్రతిపాదన ఉన్నప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. జిల్లా కలెక్టర్ కార్యాలయం పద్మావతి నిలయంలో ఏర్పాటు కావడంతో ఈ రహదారికి ప్రాధాన్యత ఏర్పడింది. రూ.13.5 కోట్ల నిధులతో డబుల్‌లైన్ రహదారి నిర్మించేందుకు రంగం సిద్ధమయ్యింది. అయితే తిరుచానూరు రహదారి నిర్మాణం పూర్తయ్యి ఏడాది కావస్తున్నా ఇంతవరకూ ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. స్టేషన్ ప్రారంభమైతే ఇటు స్టేషన్, అటు కలెక్టరేట్‌కు వెళ్లే ప్రయాణికులతో నిత్యం ఈ రోడ్డు రద్దీగా ఉండనుంది.

నారాయణాద్రి – తిరుచానూరు మధ్య సింగిల్ రోడ్డు ఉంది. ఈ రోడ్డులో ఎక్కువమంది వేగంగా వచ్చి ప్రాణాలను పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. తిరుచానూరు పంచాయతీకి డంపింగ్‌యార్డు లేకపోవడంతో రోడ్డుపక్కనే చెత్తను (వ్యర్థాలను) గుట్టలుగుట్టలుగా వేసేస్తున్నారు. దీంతో పందులు స్వైరవిహారం చేస్తూ ఈ రహదారిలో వ్యర్థాల కంపు భరించలేక ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి. దేవస్థానం నిధులతోనే ఈ రోడ్డును నిర్మించాలని అప్పటి టిటిడి ఛైర్మన్ పుట్టా సుధాకర్‌యాదవ్ హయాంలో ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా వేయాలని బోర్డులో తీర్మానం చేశారు. అయితే అమలుకు నోచుకోలేదు. తిరుచానూరు రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు రూ.80 కోట్ల కేంద్ర నిధులతో నిర్మించారు. నాలుగులైన్ల వరుసతో ఈ స్టేషన్ నిర్మాణం దాదాపు పూర్తయ్యింది. నిర్మాణం పూర్తయి ఏడాదైనా ప్రారంభానికి నోచుకోలేదు. తిరుపతిలో పెద్దపెద్ద స్టార్‌హోటళ్లు, వ్యాపారులు, ట్రావెల్స్ ఉన్నాయి. తిరుచానూరు రైల్వేస్టేషన్ ప్రారంభిస్తే తమ హోటళ్లు నష్టపోతాయని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. దీంతో ఏడాదిగా ప్రారంభానికి నోచుకోకుండా ఉంది. తిరుపతి రైల్వేస్టేషన్ పడగొట్టి ఉత్తరం వైపు పనులు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఎంపి గురుమూర్తి తిరుపతిలో రైల్వేస్టేషన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో తిరుచానూరు రైల్వేస్టేషన్‌ను ప్రారంభించాలని పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర రైల్వేశాఖకు విన్నవించినట్లు సమాచారం. ఈ స్టేషన్ ప్రారంభమయతే రహదారులు రద్దీగా ఉండే అవకాశం ఉంది. తిరుచానూరు రహదారి డబుల్ లైన్ వేస్తే ట్రాఫిక్‌కు కొంతమేర తగ్గే అవకాశం ఉంది. ఓ పక్క కలెక్టరేట్, మరోపక్క తిరుచానూరు రైల్వేస్టేషన్ ప్రారంభిస్తే ఖచ్చితంగా డబుల్ రోడ్డు వేస్తేనే ట్రాఫిక్‌కు పరిష్కారమని భావించి నిధులు కేటాయించి, నిర్మాణ పనులు చేపడుతుండటం గమనార్హం.

భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి : కలెక్టర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ /కోట

గూడూరు డివిజన్ పరిధిలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, భూ వివరాల నమోదులో అధికారులు అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీ శ హెచ్చరించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో డివిజన్ స్థాయి 'స్పందన' జరిగింది. కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రత్యేక ప్రతిభావంతుడు ట్రైసైకిల్ కావాలని కలెక్టర్‌ను కోరగా, వెంటనే తిరుపతి నుంచి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన వారు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్‌కుమార్, రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీనివాస మైనింగ్‌కు అనుమతులు ఇవ్వొద్దు

గూడూరు మండల పరిధిలో చెన్నూరు గ్రామ పరిధిలో ఉన్న శ్రీనివాస మైనింగ్‌కు అనుమతులు ఇవ్వొద్దని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం అధ్యక్షులు దేగా రవి రాఘవేంద్ర కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల చెన్నూరు గ్రామ పరిధిలోని దండోరా వేయకుండా గోప్యంగా శ్రీనివాస మైనింగ్‌లో పబ్లిక్ హియరింగ్ నామమాత్రంగా జరిగిందన్నారు.

కొత్తపట్నం రైతులకు నష్టపరిహారం అందించాలి

చెన్నై, బెంగళూరు కోస్టల్ కారిడార్ భూములకు సంబంధించిన రైతులకు నష్టపరిహారం అందించాలని కొత్తపట్నం ఉప సర్పంచ్, మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ అన్నారు. సోమవారం కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీకి చెందిన సర్పంచ్ ఈదురు తిరుపాలయ్య, ఉప సర్పంచ్ ఉప్పల ప్రసాద్ గౌడ్ గూడూరు డివిజన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి విచ్చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశను కలిసారు. చెన్నయ్– బెంగళూరు కోస్టల్ కారిడార్ భూములకు చెందిన రైతులకు తక్షణమే 254 ఎకరాలకు నష్టపరిహారం అందించాలని వినతి పత్రాన్ని అందజేశారు. అధికారుల దృష్టికి తీసుకెళుతూనే ఉన్నా, ఇంతవరకూ పట్టించుకోలేదన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి : సిఐటియు

నాలుగో రోజుకు కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - క్యాంపస్

నాలుగో రోజుకు చేరిన కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె

దేశంలోని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ ప్రాంతీయ పరిశోధన కేంద్రం, వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.జయచంద్ర డిమాండ్ చేశారు. ప్రధాన ద్వారం వద్ద కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారానికి నాలుగో రోజుకు చేరింది. జయచంద్ర మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి రాకేష్, నాయకులు సుబ్బు, రేవతి, చంద్రమ్మ అనురాధ, మునిలక్ష్మి, రమా, మురళి, తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరులో వైసీపీ అక్రమాలపై ధ్వజం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

కలెక్టరేట్ ఎదుట సిపిఎం, సిపిఐ నిరసన

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వామపక్షాల డిమాండ్

చంద్రగిరి నియోజకవర్గం తిరుచానూరులో వైసీపీ నేతల అక్రమాలు, ఆగడాలపై సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించి ప్రజలకు శాంతిని కలగ జేయాలని సిపిఎం, సిపిఐ డిమాండ్ చేశాయి. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నాయకులు కందారపు మురళి, టి. సుబ్రమణ్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, విశ్వనాథ్ లు ప్రసంగించారు. రెండు రోజుల కిందట తిరుచానూరు సరస్వతీ నగర్‌లో పెరుమాల్‌కు చెందిన భూముల్లో వైసీపీ సర్పంచ్ రామచంద్రారెడ్డి సోదరుడు నరేష్, మరికొందరు వ్యక్తులు దౌర్జన్యంగా ప్రైవేటు భూముల్లో చొరబడి నిర్మాణాలు చేపట్టారని, దానిని తాము ఎదుర్కొన్నామన్నారు. తిరుచానూరులో వైసిపి నేతల ఆగడాలకు అంతులేకుండా పోయిందని, స్వర్ణముఖి నదిలో ఇసుక తరలించి కోట్లాది రూపాయలు సంపాదించారని ధ్వజమెత్తారు. పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములు, కాల్వ పోరంబోకు, డీకేటీలు లేకుండా మాయమయ్యాయని ఆరోపించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి సన్నిధిలో పంచాయతీ స్థలాలలో షాపులు నిర్మించి వైసిపి వారికి కట్టబెట్టారని అన్నారు. పంచాయతీ పార్కింగ్ స్థలంలోనూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని, అడిగే వారు కరువయ్యారని, అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని అన్నారు. తిరుచానూరులో జరుగుతున్న అక్రమాలపై ప్రత్యేక కమిటీని నియమించి విచారణ జరిపించాలని, లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో తామే స్వయంగా పరిశీలన జరిపి అక్రమాలను వెల్లడి చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు జయచంద్ర, సాయిలక్ష్మి, వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ సుమన్, శేషాద్రి, ముని శేఖర్, రవి బాధితులు పెరుమాళ్ ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కరకంబాడి స్కూలు గ్రౌండ్ కబ్జా

రేణిగుంట మండలంలోని కరకంబాడి స్కూలు గ్రౌండ్‌ను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో ధర్నా జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో వైసిపి అక్రమాల పర్వం పెరిగిపోయిందన్నారు. విద్యార్థులు ఆడుకునే స్థలంలోనూ పాగా వేయడం సిగ్గుచేటన్నారు. పాఠశాల హెచ్ఎం ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. పాఠశాల క్రీడా మైదానాన్ని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. డిఇఒ స్పందిస్తూ రెవెన్యూ అధికారులకు రెఫర్ చేసి, కబ్జాను అడ్డుకుంటామని హామీ ఇచ్చారు. అశోక్, హరిత, శివ, హర్షధ, బాల, సుభాన్, అభి, రాజా, సుబ్బు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ పాత్రికేయుల నిరసన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రాప్తాడులో ముఖ్యమంత్రి సభను కవర్ చేసేందుకు వచ్చిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడిని నిరసిస్తూ తిరుపతిలో పాత్రికేయులు నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఏపీడబ్ల్యూజే, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్, కెమెరామెన్ అసోసియేషన్, తిరుపతి ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీదేవి కాంప్లెక్స్ లోని ప్రెస్ క్లబ్ నుంచి పాత్రికేయులు ర్యాలీ చేపట్టారు. పాత్రికేయుల ర్యాలీ తిలక్ రోడ్డు, నాలుగుకాళ్ళ మండపం, జీ కార్ స్ట్రీట్, గోవిందరాజు స్వామి ఆలయం, టిపి ఏరియా, గ్రూప్ థియేటర్ మీదగా గాంధీ విగ్రహం వరకు చేరుకుంది. గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, టిడిపి నాయకులు వూకా విజయకుమార్, జనసేన నాయకులు కిరణ్ రాయల్, రాజారెడ్డి, సిపిఐ నాయకులు మురళి, కాంగ్రెస్ నాయకులు రాంభూపాల్ రెడ్డి,ఐద్వా కార్యదర్శి సాయి లక్ష్మి తదితరులు సంపూర్ణ మద్దతు తెలియజేసే నిరసనలు పాల్గొన్నారు. ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వలిగలం గోపి, సురేంద్ర బాబు, శ్రీనివాస్ రెడ్డి, తేజ, ఏపీడబ్ల్యూజేయు నాయకులు ప్రసాద్, నరేంద్ర, రాధాకృష్ణ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి బాలచంద్ర పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో...శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్, ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కామేష్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పత్రికా స్వేచ్ఛను హరించే పరిస్థితులు కనబడుతున్నందున జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శంకరయ్య, ఎంవీ రమణ, వలిపి శ్రీరాములు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చంద్ర, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు వీసీ వెంకటయ్య, హరీష్, కోటేశ్వరబాబు, కిషోర్, మునికష్ణరెడ్డి, యాసిన్, చాన్ బేగం, వెంకటేష్, బాలసుబ్రహ్మణ్యం, ధనశేఖర్, బాలాజీ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. **వరదయ్యపాళెంలో...**ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాప్రతినిధుల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సిపిఐ నాయకులు ఆంబాకం చిన్నిరాజ్, టిడిపి ఆయకులు నిర్మల్, పవన్ సంఘీభావం తెలిపారు. అనంతరం తహశీల్దార్ ఉదయభారతికి, ఎస్ఐ ప్రతాప్‌కు వినతిపత్రం అందజేశారు. **రామచంద్రాపురంలో** టిడిపి మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, గౌస్‌బాష ఖండించారు.

తిరుపతి, శ్రీకాళహస్తిలో పాత్రికేయుల నిరసన

జగనన్న ఇళ్ల పట్టాల...

రిజిస్ట్రేషన్లకు 'సాంకేతిక' కష్టాలు

- **లబ్ధిదారుల నమోదుకు సర్వర్ల మొరాయింపు**
- **మందకొడిగా కొనసాగుతున్న ప్రక్రియ**

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. తొలుత ప్రతి గ్రామ, వార్డు.. సచివాలయం పరిధిలో ఐదుగురికి మాత్రమే రిజిస్ట్రేషన్లు కాగా, రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు 20 వరకు రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 25 వేల మందికి పట్టాలిచ్చారు. రోజుకు ఐదు లేదంటే ఆరు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఈ లెక్కన 25వేల మందికి చేయాలంటే ఎన్నేళ్లు పడుతుందో మరి. ఆశించిన స్థాయిలో రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగలేదు. లబ్దిదారులు నిత్యం గ్రామ, వార్డు సచివాలయాలకు ప్రదక్షిణలు చేస్తున్నారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి నాయుడుపేట, గూడూరు, సూళ్లూరుపేట మున్సిపాలిటీల్లో పట్టాల రిజిస్ట్రేషన్లు సకాలంలో జరగడం లేదు. కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజన్ కార్యాలయం నుంచి వివరాలు పంపుతారు. మండల స్థాయిలో తహశీల్దారుకు వెళతాయి. ఇలా వచ్చిన వివరాల్లో చాలా మంది పేర్లు కనిపించడం లేదు. దీంతో ఆ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆటంకం కలుగుతోంది. వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల కాలనీల కింద లబ్ధిదారులకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల పరిధిలో సెంటు చొప్పున స్థలాలను కేటాయించారు. ఆయా స్థలాల్లో ఇంతవరకూ చాలా మందికి ఇళ్లను నిర్మించలేదు. కొందరికి అసలు స్థలాలు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి ఉంది. కొందరికి మాత్రం స్థలం వచ్చినా సమాచారం చెప్పేవారు లేరు.

తాజాగా అసైన్ భూముల చట్టానికి సవరణ చేసి, లబ్ధి దారుల పేరుతో ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు చేస్తోంది. రిజిస్ట్రేషన్ల తర్వాత జారీ చేసే కన్వేయన్స్ డీడ్ పదేళ్ల తర్వాత సేల్ డీడ్‌గా మారతాయి. స్థలం పొందిన వారంతా పూర్తి హక్కు దారులుగా మారుతారు. ప్రభుత్వ, రెవెన్యూ యంత్రాంగం అవసరం లేకుండానే లబ్ధి దారులు వారి భూమిని విక్రయించుకునేలా చట్టంలో మార్పులు తీసుకొచ్చారు. ప్రైవేట్ భూముల తరహాగా లబ్ధిదారులు రుణాలు పొందే అవకాశం ఉంది. లబ్ధిదారులకు స్థలాల కేటాయింపు సమయంలో వారికి పట్టాలనే అందజేశారు. అదే సమయంలోనే పూర్తి స్థాయి రిజిస్ట్రేషన్లు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు. దీంతో నిరీక్షణ తప్పని పరిస్థితి. ఎన్నికలు సమీపించడంతో 'రెవెన్యూ' యంత్రాంగం ఓటర్ల జాబితా పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సీఎం జగన్ ప్రారంభించినప్పటికీ,ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తోందని, తమ ఇళ్ల పట్టాట రిజిస్ట్రేషన్లకు ఆలస్యమవుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు.

కరకంబాడి లబ్ధిదారుల పరిస్థితి ఏంటి..?

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబడిలోని తారకరామా నగర్ లో రెండు వేల మందికి పైగా జగనన్న ఇళ్ల పట్టాలిచ్చారు అయితే స్థలాలు చూపలేదు. స్థలాలు ఇవ్వాలంటూ గత నాలుగున్నర సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆఖరికి కరకంబాడి గుట్ట వద్ద పేదలు సిపిఎం అండతో గుడారాలు వేసుకున్నారు. అయినా రెవెన్యూ అధికారులు కనికరించకపోవడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరుతున్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని 28 పంచాయతీలలో పోలింగ్ బూత్‌లను తహశీల్దారు ఆలీ ఖాన్ సోమవారం పరిశీలించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఆ పోలింగ్ కేంద్రంలో నీటి వసతి, విద్యుత్ వసతి, బిల్డింగ్ పరిస్థితి అన్ని వసతులను గురించి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పంచాయతీలో బూత్ లెవెల్ బి ఎల్ వో లను పంచాయతీ పరిధిలోని వాతావరణాన్ని అక్కడ కావాల్సిన సదుపాయాల్ని సిద్ధం చేయాలని వారిని ఆదేశించారు. సోమవారం ఉదయం నుండి గోవిందప్ప నాయుడు కండ్రిగ, అనంతపురం, పల్లమాల, బుచ్చినాయుడు కండ్రిగ, నెల వాయి వెస్ట్ వరత్తూరు గ్రామాలను పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు చంద్రబాబు నాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ కిరణ్ కుమార్ బిఎల్వోలు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడు పాండురంగయ్య మృతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు విద్యుత్ డివిజన్ కార్యాలయంలో జేఏఓ గా పనిచేస్తున్న పాండురంగయ్య(46) అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందారు. కార్మిక యూనియన్ 1104 కు తిరుపతి ప్రాంతీయ అధ్యక్షులుగా, పుత్తూరు డివిజన్‌కు అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. యూనియన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కార్మికులకు ఆపద సమయాల్లో అండగా ఉన్నారని అలాంటి నాయకుని లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు.

50 రోజుల్లో వైసిపి ఇంటికే: నరసింహయాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రానున్న 50 రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైసిపి ఇంటికి పోవడం తథ్యమని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ రాష్ట్రంలో అధికారం చేపట్టాక అన్ని రంగాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.సమావేశంలో మునికృష్ణ, శ్రీధర్ వర్మ, మనోహర్ ఆచారి పాల్గొన్నారు.

టిడిపిని విడిచి వెళ్లేవారు విమర్శించొద్దు: బ్యాంకు శాంతమ్మ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తమ సొంత స్వలాభాల కోసం టిడిపిని వీడి వెళుతున్న వారు పార్టీపై బురదజల్లే కార్యక్రమాలు చేయొద్దని టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ హెచ్చరించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ టిడిపి మహిళల అభి వృద్ధికి కట్టుబడి ఉందని, ఇన్నేళ్లు ఆ పార్టీలో కొనసాగి ప్రస్తుతం వీడి పోతున్న వారు విమర్శించ వద్దని తెలిపారు. ఈ సమావేశంలో మహిళ నాయకురాలు అనిత, హేమలత, నీలిమ, పార్వతమ్మ, మంగమ్మ, భారతి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే పార్టీ మారాం: మంజుల

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టిడిపిలోఉండి అభివృద్ధి చెందలేక పోయామని వైసిపి నాయకులు పేర్కొన్నారు. తిరుపతిలో చేస్తున్న అభివృద్ధిని చూసి సంతోషంగా ఆ పార్టీలో చేరామని మాజీ టిడిపి మహిళ నాయకురాలు లతా మంజుల పేర్కొన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు విలేకరులతో మాట్లాడారు. వైసీపీలో చేరిన వారిలో ఎస్ జి. సేతుపతి, వి.శివకుమార్, బి. రమణయ్య ఉన్నారు. ఈ సమావేశంలో ఖాదర్ బాషా, శేఖర్, లోకేష్, రమణ పాల్గొన్నారు.

తాగునీరు ఏర్పాటు చేయాలి

- కరకంబాడి ఇంటి స్థలాల పోరాట కమిటీ డిమాండు

ప్రజాశక్తి -రేణిగుంట: మండలంలోని కరకం బాడి పంచా యతీలోని ఎర్ర గుట్టలో గుడిసెలు వేసుకున్న 4 వేలు కుటుంబాలు పగలు, రాత్రి జీవనం సాగిస్తున్న పేదలకు ప్రతిరోజు తాగునీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని కరకంబాడి ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరకంబాడి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల పోరాట కమిటీ అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి సత్య శ్రీ, టీం లీడర్లు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు: తహశీల్దారు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలో ఓటర్ల జాబితా తయారీలో బిఎల్వోలు ఎన్నికల సంఘం నిబంధనలను అతిక్రమించి, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రామచంద్రాపురం మండల అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (తహశీల్దార్)ఉషారాణి హెచ్చరించారు. సోమవారం తహశీల్దారు కార్యాలయంలో బిఎల్వోలతో ఓటర్ల జాబితా తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల నమోదు, తొలగింపులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను బిఎల్వోలు నిష్పక్షపాతంగా విచారణ చేయాలని కోరారు.అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిటి పునితారాణి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, బి ఎల్ వోలు సతీష్, సిద్దయ్య, వర్మ, నాగజ్యోతి, రేవతి, విజయ్ భాస్కర్ రెడ్డి, బాబు ఖాన్, బాబు చిరంజీవి పాల్గొన్నారు.

జగన్ రాయలసీమకు ఏమి చేశారు?: గాలి భాను

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేయడం తప్ప రాయలసీమకు ఏమి చేశారో చెప్పలేదని నగరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు పట్టణంలో విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు సభలో జగన్ మాట్లాడుతూ అందరూ ఒక్కటై తనను ఓడించడానికి ప్రయత్నిస్తున్నారన్నాడు. తాను ఎలాంటి అభివృద్ధి చేశాడో చెప్పలేదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవ, చిత్తూరు పార్లమెంటరీ జిల్లా అధికార ప్రతినిధి చినబాబు, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు. బాబు నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో సామాజిక న్యాయం లేదు: టిడిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వైసిపిలో సామాజిక న్యాయం లేదని, నిధులు విధులు అన్ని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించారని టిడిపి బీసీ సెల్ నాయకులు రుద్రకోటి సదాశివం ఆరోపించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 130 సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరాటే చంద్ర, విశ్వనాథం, సత్తు మధుసూదన్ యాదవ్, ఆముదాల తులసీదాస్, భక్తవత్సలం, రామయ్య పాల్గొన్నారు.

శ్రీసిటీలో మెడికవర్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ నూతన మెడికవర్ క్లినిక్ సోమవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. స్థానిక షాపింగ్ ఆర్కేడ్ లో ఏర్పాటు చేసిన క్లినిక్ ను శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించగా, మెడికవర్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, ఆంకాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ భింధు భార్గవ్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సతీష్ కుమార్, శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ పాల్గొన్నారు. క్లినిక్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆట పాటలతో విద్యా బోధన అందించాలి

ప్రజాశక్తి -కోట : ఆట పాటలతో విద్యా బోధన అందించాలని మండల విద్యాశాఖాధికారి దారా.మస్తానయ్య అన్నారు. సోమవారం కోట మండలంలోని ఉత్తమనెల్లూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ స్కూల్‌ను ఎంఇవో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని, ఆయా రికార్డులను, ఉపాధ్యాయులు, విద్యార్థుల రిజిస్టర్ లను పరిశీలించారు. ఆట పాటలతో విద్యాభివృద్ధి మెరుగుపడేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాధుల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి- నారాయణవనం: నారాయణవనం మండలంలో ప్రాథమిక ఆరోగ్యం సిబ్బంది డాక్టర్ రాఘసుధ, రామచంద్రయ్య హెల్త్ ఎడ్యుకేటర్ , పంచాయతీ, సెక్రటరీ షణ్ముగం , ఏ ఎన్ఎమ్ఎం, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ప్రజలకు దోమలు ద్వారా వ్యాపించే మలేరియా, చికెన్ గున్యా డెంగీ జ్వరాల వ్యాప్తిపై అవగాహన కల్పించారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడికి ఖండన

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగిన సభ ప్రారంభంలోనే ప్రజలు విసిగి వెనుతిరగటాన్ని చిత్రీకరిస్తున్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడడం తగదని టిడిపి నాయకులు అన్నారు. వెంకటగిరి క్రాస్ రోడ్డు వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, డక్కిలి మండల అధ్యక్షులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ, నియోజకవర్గ అనుబంధ కమిటీ, పట్టణ, మండలాల కమిటీ సభ్యులు, యువత, ఐటీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం: మాజీ ఎంపీ

ప్రజాశక్తి-నాయుడుపేట:రానున్న ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎంపీ సూళ్లూరుపేట టిడిపి ఇన్‌ఛార్జి, నెలవల సుబ్రహ్మణ్యం నాయుడుపేట టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ఈ ఐదేళ్లలో ప్రజలే కళ్ళారా చూశారన్నారు. అబద్ధపు ప్రసంగాలు మాని మీ పాలనలో నీతి ఉంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టిడిపిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, పార్లమెంట్ కార్యదర్శి శోభన్ నాయుడు, టిడిపి నాయకులు ప్రసాద్ నాయుడు, సాయికుమార్, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని జడ్.పి బాలుర ఉన్నత పాఠశాలలో 35,36,49 నెంబరు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ లక్ష్మీశ సోమవారం పరిశీలించారు.పోలింగ్ జరిగే గదులలో కిటికీలు ,తలుపులు సక్రమంగా ఉండాలని ఎన్నికలు జరిగే సమయాల్లో కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలన్నారు .అనంతరం బి. ఎల్వో దగ్గర ఉన్న ఓటర్ లిస్ట్ ను పరిశీలించారు. ఈ ఓటర్ లిస్టుల్లో చేర్పులు మార్పులు , డబుల్ ఎంట్రీలు మరణించిన వారి ఓట్లను తొలగించాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటర్ లిస్టుల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని బిఎల్ఒలను సూచించారు. వీరి వెంట ఆర్డిఓ కిరణ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మనోజ్ కుమార్, పాల్గొన్నారు.

అక్రమ డీకేటీ పట్టాలు రద్దు చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి -కెవిబి పురం: అక్రమ డికెటి పట్టాలు రద్దు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మోరేస్ కండ్రిగ గ్రామస్తులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామ సమీపంలో సుమారు 10 ఎకరాల పశువుల మేత పురంబోకు భూమి ఉందని ఆ భూమిలో గ్రామంలోని కొందరు రెండున్నర ఎకరాల్లో అక్రమంగా పట్టాలు చేసుకున్నారని విమర్శించారు. సిపిఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ఆరే లెక్కలు దాఖలాలో సర్వే నెంబర్ 247/3 పిలో మేత పోరంబోకు భూమి10 ఎకరాలు ఉండేదని గత 15 సంవత్సరాలుగా ఈ భూమిని పశువుల మేతగా గ్రామస్తులు ఉపయోగించుకుంటూ ఉండగా ఆ భూమిలో గ్రామంలోని కొందరు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని విమర్శించారు. చెట్టు పుట్ట మీద ఉండగానే సాగులో ఉన్నట్లు అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా పట్టాలు చేసుకున్నారని విమర్శించారు. గత 15 సంవత్సరాల క్రితం కొందరు కబ్జా చేయాలని చూశారని, అప్పట్లో గ్రామస్తులు అడ్డుపడడంతో వదిలిపెట్టారన్నారు. అయితే ఇప్పుడు కొందరు రాజకీయ నాయకులు భూస్వాములు, అధికారులకు మాముళ్లు ఇచ్చి అక్రమంగా పట్టాలు పొందారని వాటిని వెంటనే రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, మోరస్ కండ్రిగ రైతులు వెంకటేశులు, రవి, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌టి కాలనీకి శ్మశాన స్థలం కేటాయించాలి

సిపిఎం ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని తడుకు పంచాయతీలో రంగుంట ఎస్టీ కాలనీకి శ్మశాన స్థలం కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో పుత్తూరు తహశీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ వెంకటేష్, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ ఎస్టీ కాలనీవాసులు 75 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 272 శ్మశాన స్థలంలో మృతదేహాలకు అంత్యక్రియలు చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉంటామని పేపర్లో ప్రకటనలు ఇస్తోందని, చనిపోయిన వారిని పూడ్చేందుకు శ్మశాన స్థలం కేటాయించక పోవడం దారుణ మన్నారు. పుత్తూరు మండలంలో తడుకు పంచాయతీలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, అధికారులు స్పందించి సర్వేచేసి పేదలకు శ్మశాన స్థలం కేటాయించాలని లేదంటే పుత్తూరు మండల ప్రజలంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం పుత్తూరు తహశీల్దారుకి వినతిపత్రం అందించారు. ఆయన స్పందిస్తూ ఆ భూమిని సర్వే చేసి వారికి ఒక ఎకరా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని సర్వేయర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పురుషోత్తం, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వే నెంబరు 81 భూమిని దళితులకు పంచాలి

తహశీల్దారుకు కుక్కంబాకం దళితుల వినతి

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న కుక్కంబాకం దళితులు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కుక్కంబాకం రెవెన్యూలోని సర్వే నంబర్ 81 లో భూమిని కుక్కంబాకం దళితులకు పంచాలని తహశీల్దారు ఆలీ ఖాన్‌కు ఆ గ్రామ దళితులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కంబాకం రెవెన్యూలో సర్వే నెంబర్ 81 లో ఎప్పటి నుంచో పేద దళితులు దాదాపు 40 కుటుంబాలు చెట్టు పుట్టా బాగుచేసుకుని సాగు చేసుకుంటుంటే దాన్ని కుక్కంబాకం విఆర్‌ఓ తేజ రెడ్డి ఆ భూమి ఫారెస్ట్ అని తహశీల్దారుకి చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అది ఫారెస్ట్ భూమి అయితే అగ్రకులాలకు చెందిన సొదీర్లకు ఆ భూమిని కట్టబెట్టేందుకు యత్నించడం ఏమిటని వారు నిలదీశారు. ప్రస్తుతం ఆ భూమిలో పంట సాగు చేసుకుంటున్నామని ఆ భూమిలోకి దళితులు వెళితే వారిపై కేసు పెట్టి జైలుకు పంపిస్తామని వీఆర్వో బెదిరిస్తున్నారని ఆయన్ని తొలగించి నిజాయతీపరుడిని తమ గ్రామానికి వీఆర్వోగా నియమించాలని కోరారు. ఆయన తమ గ్రామానికి వచ్చినప్పటి నుండి తమలో తమకు గొడవలు పెట్టి ఒకరు భూములు ఒకరి పై మార్చి డబ్బులు వసూలు చేసుకుని తమను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నార న్నారు. సర్వే నంబర్లు81లో భూమిని అధికారులు పరిశీలించి అది ప్రభుత్వ భూమి, లేక రిజర్వ్ ఫారెస్ట్ అని అధికారులు తేల్చాలని వారు కోరారు. తరువాత దళితులైన తమకు ఆ భూమిని పంచా లని కోరారు. కుక్కంబాకంలో 1995వ సంవత్సరం పేదలైన దళితులకు ఇచ్చిన సర్వే నంబరు 31 నుండి 52 మందికి ఒక్కొక్కరికి ఒకటిన్నర ఎకరా చొప్పున గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. పంపిణీ చేసిన ఆ భూమిని కుక్కం బాకం వీఆర్వో తేజరెడ్డి దళితులకు భూములు లేవని పట్టాలు ఎక్కువగా ఇచ్చారని భూమి తక్కువ ఉందని, అది అందరికీ పంచడం వీలుకాదని చెప్పి, కాళహస్తి , తిరుపతి, సూళ్లూరుపేటకు చెందిన అగ్రవర్ణాల వారికి పట్టాలు, పాస్ బుక్‌లు మార్చారని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విచారణ జరిపి కుక్కంబాకం దళితులకు ఆ భూమిని ఇప్పించాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తమగోడును కలెక్టర్‌కి విన్నవిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కంబాకం దళితులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఏకపక్షధోరణి

- వార్డు మెంబర్ల సంతకాల్లేకుండా పనులు అప్పగింత
- సమావేశంలో నిలదీసిన వార్డు మెంబర్లు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీ నుండి శెట్టిపల్లి గ్రామపంచాయతీగా ఏర్పడి ప్రస్తుతం తిరుపతి నగరపాలక సంస్థలు విలీనమైన వార్డుల తర్వాత న్యూమంగళం పంచాయతీగా ఆవిర్భవించిన పంచాయతీలో సర్పంచ్ జెల్లి వీరమ్మ ఏకపక్ష నిర్ణయాలు తీసు కుంటున్నారని వార్డు మెంబర్లు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. న్యూ మంగళం పంచాయతీగా ఏర్పడ్డ వార్డుల్లో అభివృద్ధి పనులు పంచాయతీలో వార్డు మెంబర్లుగా కొనసాగుతున్న వారిని కాదని వేరొక పంచాయతీలో వ్యక్తికి ఏకపక్షంగా కాంట్రాక్టు పనులు ఎలా అప్పగిస్తారని 7వ వార్డు మధు 'ప్రజాశక్తితో' అన్నారు. సోమవారం న్యూ మంగళం సచివాలయంలో జరిగిన వార్డు మెంబర్ల సమావేశంలో పంచాయతి సెక్రటరీ విజయ భాస్కర్, ఉప సర్పంచ్ రామకృష్ణ సమక్షంలో వార్డు మెంబర్లు సర్పంచ్ ను ఏ ప్రాతిపాదికన పనులు కేటాయించారో చెప్పాలని నిలదీశారు. విలీనం మిగులు గ్రామ వార్డులలో అభివృద్ధి పనులు చేయకుండా జననివాసాలు లేని చోట కమీషన్లు తీసుకొని సిసి రోడ్లు వేస్తున్నారని ఆరోపించారు. ఒక్కసారిగా వార్డు మెంబర్లు ప్రశ్నల వర్షం కురిపించడంతో సర్పంచ్ సమాధానం చెప్పకుండా మౌనంగా వుండి పోయారు. వీడియో చిత్రీకరిస్తున్న మీడియాపై ఉప సర్పంచ్ రామకృష్ణ మీడియాను లోనికి రప్పించడమే అప్పు అని ఆగ్రహించారు. తమ వార్డులు అభివృద్ధి చేయాలని కోరుతుంటే తీర్మాన పత్రంలో వార్డు మెంబర్ల సంతకాలు లేకుండానే సర్పంచ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ పనులు కట్టబెట్టి ఆగమేఘాలపై బిల్లుల చెల్లింపులు చేస్తున్నారని, ఇదంతా ఏమి ఆశించి చేస్తున్నారో చెప్పా లని వార్డు మెంబర్లు డిమాండ్ చేశారు. అంబేద్కర్ చిత్రపటంతో దళిత వార్డు మెంబర్ల పట్ల చులకన భావం తగదని నిరసన

తెలిపారు.

దళిత వార్డు మెంబర్లు అని

న్యూ మంగళం పంచాయతీలో ఐదు మంది దళిత వార్డు మెంబర్లు ఉన్నారని, దళితులకు సంబంధించిన వాడలలో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కోరుతున్నా పట్టించుకోక, జన నివాసాలు లేని ప్రాంతంలో సిసి రోడ్లకు అనుమతి ఇచ్చారు. ఈ ఏకపక్ష పనుల అప్పగింతతో జరిగిన పనులకు సంబంధించిన బిల్లులు వెంటనే నిలుపుదల చేయాలని ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసుకోవాలని ఇలా ఏకపక్ష నిర్ణయాలతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని, దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని 7వ వార్డు మెంబరు మధు తెలిపారు.

ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి -చిట్టమూరు: మండలంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ ఏపీఎం ఉమాదేవి ఆధ్వర్యంలో ఏరియా కోఆర్డినేటర్ చంద్రబాబు సమక్షంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ మేరిగ మురళీధర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశంలో లేని విధంగా జగన్‌మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. నవరత్నాలలో భాగంగా 99 శాతం హామీలు నెరవేర్చారని పేర్కొన్నారు. చిట్టమూరు మండలానికి నాలుగో విడత 609 సంఘాలకు 6,095 మంది సభ్యులకు నాలుగు కోట్ల40 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సన్నా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైస్ ఎంపీపీ రమణయ్య, జిల్లా వ్యవసాయ సలహా దారులు దువ్వూరు శేషురెడ్డి, .ఎడ్‌పిటిసి చిప్పల వెంకటయ్య, కామిరెడ్డి కస్తూరిరెడ్డి, మేరగల మధు యాదవ్, దేవారెడ్డి, సుధాకర్ రెడ్డి, కోదండరామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, కామిరెడ్డి రమేష్ రెడ్డి, కుమార్, సీసీలు, వివోఏలు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



ఆసరా చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

చంద్రగిరి అభివృద్ధికి ఒక అవకాశం ఇవ్వండి

పులివర్తి నాని తనయుడు వినిల్

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నానికి ఒక అవకాశం ఇవ్వాలని మండలంలోని బోడేవాళ్లపల్లి పంచాయతీలో ఆయన తనయుడు వినిల్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి అధికార పార్టీ దౌర్జన్యాలను, అవినీతి అక్రమ పాలన గురించి ప్రజలకు వివరించారు. అభివృద్ధిలో 30 ఏళ్లు చంద్రగిరి నియోజకవర్గం వెనుకబడి ఉందని గాడిలో పెట్టాలంటే టిడిపి అధికారంలోకి రావాలని పేర్కొ న్నారు. నియోజక వర్గంలో 30 వేల కోట్లకు పైగా బోగస్ ఓట్లు నమో దు చేసి అధికార పార్టీ వారు ఓటమి భయం ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఒలంపిక్ అసోసియేషన్ పర్యవేక్షణ ఆధ్వర్యంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన మెన్ బాడీ బిల్డింగ్, ఉమెన్ మోడలింగ్ పోటీలను యూత్ హాస్టల్ లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రసాద్ తెలిపారు. బాడీ బిల్డింగ్ పోటీలలో 55 కేజీలలో షేక్ ఫైజాల్, 60 కేజీలలో శివ, 65 కేజీలలో గౌస్ బాషా, 75 కేజీలలో అనిల్ కుమార్, 80 కేజీలాలో సతీష్, 85 కేజీలలో తేజ, 90 కేజీలలా అహ్మద్ బాషా ప్రథమస్థానంలో నిలిచారన్నారు. విజేతలలో విజేత శివ కైవసం చేసుకున్నారు. మెన్ ఫిజిక్ పోటీలలో 5 మంది, మెన్ మోడలింగ్ పోటీలలో ముగ్గురు పాల్గొన్నారన్నారు. ఉమెన్ మోడలింగ్ లో గాయత్రి, దివ్య, విజయం సాధించారన్నారు. ఈ నెల 24న కడపలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

In the Court of the III Additional District Judge of Tirupati.
O.S.No. 83 of 2015
Alathuru Suneetha ... **Plaintiff**
Vs
Mittapalli Damodhara Reddy
... **Defendants**
To, **D4)** M Hemanth Reddy, S/o M.Damodhara Reddy, residing at Durgasamudram, Village and post, Tirupati Rural, Tirupati District.,
SUIT SUMMONS TO 4TH DEFENDANT
Please take notice that the above suit is posted to Dt: 04-03-2024 for your appearance in person or through your Advocate. Failing which the above suit will be decided exparte.
(By the order of the court)
Matta Purushotham Reddy,
Advocate for Plaintiff

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జీవారికోర్టు::తిరుపతి
I.A.No.486/2022
I.A.No.487/2022
O.S.No.97/2022
యు.పద్మావతి మరియు ఒకరు ...వాదులు
Vs
కె.లక్ష్మి మరియు కొందరు ...ప్రతివాదులు
4వ ప్రతివాదికి నోటీసులు మరియు సమన్లు
To
G.Kalavathi, W/o. Pandu,
D.No.10-3-202, K.K.Street,
Tirupati
పై దావాలో మీ యొక్క హాజరుకు గాను 29-02-2024వ తేదీన పై కోర్టులో వాయిదా వున్నది. ఆ దినం ఉ॥ 10.30 గం॥లకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ,పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు,
RAYAPANENI GANDRA, B.Com., B.L.
P.SUJATHA
D.V.L.DILLIBABU
Advocates, Tirupati, Cell: 9490276001

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జీవారికోర్టు::తిరుపతి
I.A.No.471/2022
I.A.No.472/2022
O.S.No.96/2022
యు.వెంకటరమణ మరియు కొందరు ...వాదులు
Vs
కె.లక్ష్మి మరియు కొందరు ...ప్రతివాదులు
4వ ప్రతివాదికి సమన్లు మరియు నోటీసులు
To
G.Kalavathi, W/o. Pandu,
D.No.10-3-202, K.K.Street,
Tirupati
పై దావాలో మీ యొక్క హాజరుకు గాను 29-02-2024వ తేదీన పై కోర్టులో వాయిదా వున్నది. ఆ దినం ఉ॥ 10.30 గం॥లకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ,పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు,
RAYAPANENI GANDRA, B.Com., B.L.
P.SUJATHA
D.V.L.DILLIBABU
Advocates, Tirupati, Cell: 9490276001

క్రైం న్యూస్

మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం భవాని శంకరాపురం గ్రామ పొలాల్లో ఒక గుర్తు తెలియని 50 నుంచి 55 ఏళ్ల మధ్య ఉన్న మతిస్థిమితం లేని వ్యక్తి గత రెండు రోజులుగా భవాని శంకరాపురంలో తిరుగుతూ వుండేవాడని ఏదో కారణంగా చనిపోయాడు. అతని వివరాలు తెలియలేదు. గ్రామ వీఆర్ఓ సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని విషయాలు సేకరించారు. ఎస్ఐ వెంకట నరసింహం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అడవి పందులు దూరి ఆటో బోల్తా

ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి రామచంద్రాపురం (చంద్రగిరి): అడవి పందులు అడ్డంగా రావడంతో ఆటో బోల్తా పడిన సంఘటన సోమవారం మండలంలోచోటు చేసుకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ చంద్రశేఖర్ (55) అక్కడికక్కడే మృతి చెందాడు. చంద్రగిరి మండలం కొంగర వారి పల్లెకు రామాపురం రహదారి, పత్తిపాటి వారి పల్లి డంపింగ్ యార్డ్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఓ దినపత్రికను ఆటోలో తీసుకెళుతుండగా పొలాల నుండి అడవి పందులు వాహనానికి అడ్డు రావడంతో తప్పించే క్రమంలో ఆటో బోల్తాపడింది. డ్రైవర్ చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందారు. చంద్రశేఖర్ రేణిగుంట సాక్షి పేపర్ కార్యాలయం నుండి న్యూస్ పేపర్‌ను చంద్రగిరి మండలం చిన్నరామాపురం గ్రామం వరకు రోజూ తీసుకెళ్లేవాడని ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున తన ఆటోలో పేపర్ తీసుకుని వెళుతుండగా మార్గమధ్యం బి కొంగర వారి పల్లి- చిన్నరామాపురం రహదారి పత్తిపాటి వారి పల్లి డంపింగ్ యార్డ్ సమీపంలో పొలాల నుండి ఓ అడివి పందుల గుంపు ఆటోకు అడ్డు రావడంతో తప్పించబోయి ఆటో బోల్తా పడింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. చంద్రశేఖర్ కుమారుడు శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు ఎస్సై హిమబిందు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ వెంకట నరసింహం తన సిబ్బందితో దాడి చేసి, మండలంలోని కాంపాలెం నుండి తరలిస్తున్న 12 బస్తాల రేషన్ బియ్యంతో పాటూ ఆటోను అదుపులోకి తీసుకున్నారు. శ్రీకాళహస్తి చెందిన నిందితుడు శ్రీనుపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏసీబీ దాడులలో పట్టుపడ్డ విఆర్ఒ

ప్రజాశక్తి -కేవిబిపురం: కేవీబి పురం మండలంలో ఐదువేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా కోవనూరు వీఆర్వో మునిరాజును ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కర్లపూడి గ్రామానికి చెందిన శేఖర్ అనే రైతుకు ఐదు ఎకరాల భూమి తన తాత పేరుపై ఉంది. దాన్ని మార్చేందుకు వీఆర్వో 20వేల రూపాయలు లంచం ఇస్తే పట్టా చేస్తానని చెప్పడంతో శేఖర్ స్పందనలో ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సోమవారం కే వి బి పురం మండల కేంద్రంలో శేఖర్ విఆర్ఓ కు 5 వేలు రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ అడిషనల్ ఎస్పీ దేవ ప్రసాద్, డీఎస్పీ ప్రశాంతి, సీఐ ఈశ్వర్ పాల్గొన్నారు.

'నారాయణ'లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణ పరిధిలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో 'ట్రైఫెక్టా' సంస్థ ప్రాంగ ణ ఎంపికలు సోమవా రం నిర్వహిం చిందని కళాశాల మేనేజ్ మెంట్ సెక్రటరీ వినయ్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఎంబీఏ, సివిల్ ఇంజనీరింగ్ అభ్యర్థులకు వార్షిక వేతనం 3.0 లక్షల రూపాయలు లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నారని తెలిపారు. 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థు లకు వివిధ రకాల సర్టిఫికేషన్ కోర్సెస్‌లో ట్రైనింగ్, నైపుణ్యాల గురించి వివరించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా వర్సిటీ అభివృద్ధికి రూ.100 కోట్ల ప్రాజెక్టు : విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : దేశంలోని 28 రాష్ట్రాలలో పీఎం ఉషా పథకం కింద రూ.100 కోట్ల ప్రాజెక్టుకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎంపికైందని మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య డి భారతి వెల్లడించారు. సోమవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి చాంబర్లో ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని 28 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో నాక్ గ్రేడ్, బోధన, పరిశోధన ప్రమాణాలు, ప్రామాణికత ఆధారంగా రూసా నిధులకు పొడిగింపు పతకమైన పీఎం ఉష పథకంలో భాగంగా రూ.100 కోట్ల ప్రాజెక్టును మహిళల వర్సిటీనీ ఎంపిక చేసిందన్నారు. ఈ 100 కోట్ల ప్రాజెక్టు పిఎం ఉష పథకాన్ని ఆధునీకీకరణ వర్సిటీలోని వివిధ భవనాలు ల్యాబ్ లు ఆధునికీకరణ, సాఫ్ట్వేర్, ఇతర సాఫ్ట్ అంశాలపైన సంబంధించి నూతన భవనాల నిర్మాణం, వసతి సము దాయాలను పెంచడం, అవస్థాపన సౌకర్యాలు పెంపునకు వినియోగి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ కుల సజీవులు ఆచార్య ఎన్. రజిని పాల్గొన్నారు.

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి తిరుపతి వారి కోర్టులో
ఎ.ఎస్ నెం.59/2023
వి.నారాయణరెడ్డి ... అప్పీలెంట్
వర్సెస్
ఎ.బి.సుభాషిణి & 3 ఇతరులు ... రెస్పాండెంట్స్
1,2 రెస్పాండెంట్స్‌కు అప్పీలు సమన్లు
ఆర్-1) ఎ.బి.సుభాషిణి, భర్త లేట్ కె.వి.నారాయణ స్వరూప్, తిరుపతి ఎస్.వి.యూనివర్సిటీ ప్రొఫెసర్, డి.నెం.6-517, ఇర్లానగర్, తిరుపతి
ఆర్-2)బండి సాంబశివరావ్, తండ్రి బి.వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెం.401, మీనాక్షి టవర్స్, కొండేటి వారి వీధి, ఎస్‌టివినగర్, తిరుపతి
పై అప్పీలు నందు, పై అప్పీలుదారుడికి వ్యతిరేకముగా తిరుపతి 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జికోర్టు నందు తేది: 14-06-2023న ఓ.యస్.నెం.444/2016 జడ్జిమెంట్‌పై అప్పీలు వేసియున్నారు. సదరు అప్పీలు దావా నందు 1,2 రెస్పాండెంట్స్ అయిన మీరు తేది:06.03.2024 న పై కనిన కోర్టుకు ఉ.10.30గం॥లకు నేరులోనైనను వకీలు ద్వారా అయినను హాజరై నీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా: 06.03.2024
ఎన్.మోహన్‌కుమార్,
పిటీషనర్ తరపు న్యాయవాది, తిరుపతి
సెల్: 9705622599

Before The I Addl. Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 412 / 2022
Golla Srinivasulu - Claimant
Versus
1. **C.V.Ramesh** (Owner) and 2 others - Respondents
Notice
To,
R2.M.Hemasairam,
S/o **Murali Naidu,** Driver of the Toyata Car bearing No.AP-03-BH-6949, Residing at D.No.1-1821, Velampalem, Srikalahasti, Chittoor District.
పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే26-02-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
సి.భాస్కర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి తిరుపతి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.199/2023, ఎ.ఎస్ నెం.59/2023
వి.నారాయణరెడ్డి ... అప్పీలెంట్
వర్సెస్
ఎ.బి.సుభాషిణి & 3 ఇతరులు ... రెస్పాండెంట్స్
ఐ.ఎ.నెం.199/2023 నందు 1,2 రెస్పాండెంట్స్‌కు నోటీసులు
ఆర్-1) ఎ.బి.సుభాషిణి, భర్త లేట్ కె.వి.నారాయణ స్వరూప్, తిరుపతి ఎస్.వి.యూనివర్సిటీ ప్రొఫెసర్, డి.నెం.6-517, ఇర్లానగర్, తిరుపతి
ఆర్-2)బండి సాంబశివరావ్, తండ్రి బి.వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెం.401, మీనాక్షి టవర్స్, కొండేటి వారి వీధి, ఎస్‌టివినగర్, తిరుపతి
పై అప్పీలు నందు తిరుపతి 1వ జూనియర్ సివిల్ జడ్జి గారు తేది: 14.06.2023న ఓ.యస్.నెం.444/2016 నందు డిక్రీ ఇచ్చినందున సదరు డిక్రీని అలు చేయకుండా ఉండుటకు గాను పై ఐ.ఎ.నెం.199/2023 ఇన్ ఎ.ఎస్.నెం.59/2023 నందు స్టే పిటిషన్ వేసియున్నాము. సదరు ఐ.ఎ నందు 1,2, రెస్పాండెంట్స్ అయిన మీరు పై కనిన కోర్టుకు తేది: 06.03.2024 ఉ.10.30గం॥లకు నేరులోనైనను వకీలు ద్వారా హాజరై నీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా: 06.03.2024
ఎన్.మోహన్‌కుమార్, పిటీషనర్ తరపు న్యాయవాది, తిరుపతి, సెల్: 9705622599

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE : TIRUPATI
I.A No.1 / 2021
O.S No. 270 / 2014
T.Jayaramaiah (Died) and others
...Petitioners/Plaintiffs
Vs
Konduru Naveen and others
...Respondents/Defendants
NOTICE OF PROPOSED PARTY/RESPONDENT NO. 12
PachipalaSrilatha, W/o. G. DharaniBabu Residing at D.No. 599, D-Type Quarters Vinayaka Nagar Quarters, Tirupati.
Please to take notice that the above suit and I.A No.1 of 2021 is posted to **27-02-2024** for your appearance before the Hon'ble above said court. If you fail to appear before the Hon'ble above said Court on 27-2-2024 at about 10.30 A.M the matter will be decided in your absence expartee
Date of Hearing : 27-02-2024
V. BHARGAVI YADAV
ADVOCATE : TIRUPATI
Cell : 9290104511